# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

## అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడీ, నవంబర్ 5: బీఆర్ఎస్ హయాంలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, మున్ముందు మరింత అభివృద్ధి సాధించేందుకు తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని వినాయక మున్నూరుకాపు సంఘంలో ఏడు సంఘాలు, దుబ్బ ఎంకే గార్డెన్‌లో మరో ఏడు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిగాల మాట్లాడారు. మున్నూరు కాపులను రాజకీయాల్లో వివిధ పదవుల్లో నియమించినట్లు తెలిపారు. ప్రతి మున్నూరుకాపు సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. 2014లో నగరం ఏ విధంగా ఉన్నదని, ప్రస్తుతం ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. డ్రైనేజీలు, రోడ్లు నిర్మించడంతోపాటు ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన నగర యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గడపగడపకూ సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, సూదం రవిచందర్, కోఆప్షన్ సభ్యుడు దారం సాయిలు, కార్పొరేటర్ ఆకుల హేమలత, శ్రీనివాస్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, ఆకుల శ్రీశైలం, గాండ్ల లింగం, పుప్పాల రవి, ఎర్రం గంగాధర్, పాల్గొన్నారు.

### కులమతాలకు అతీతంగా అభివృద్ధి..

నగరంలో కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే బిగాల అన్నారు. ఏడు తర్పల పద్మశాలీ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ చీరెల తయారీతో చేనేత కార్మికులకు చేతి నిండా పనిఉండేలా చేసిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. రూ.కోటితో పద్మశాలీ హాస్టల్ నిర్మాణం, రూ.కోటీ50లక్షలతో పద్మశాలీ కల్యాణ మండపం, రూ.25లక్షలతో భక్తమార్కండేయ ఆలయ పునర్నిర్మాణం, రూ.5లక్షలతో పద్మశాలీ ఉద్యోగల సంక్షేమ భవన్ తదితర పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. గుజ్జేటి వెంకటనర్సయ్య, ఎనుగందుల మురళి, సిర్ప రాజు, సిరిగాధ ధర్మపురి, ఎస్ఆర్ సత్యపాల్, పుల్గం హన్మాండ్లు, యాదగిరి, మహేశ్, చింత మహేశ్, గురుచరణం, గంగరాజు, శివలింగం, మోహన్ పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

హస్మీ కాలనీ 52, 60 డివిజన్లలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. మైనార్టీలకు షాదీముబారక్‌తో లక్షా116 రూపాయలు అందించినట్లు గుర్తుచేశారు. మైనార్టీ బంధు ద్వారా రూ.లక్ష ఇచ్చి ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సహించిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదేనని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, రెడ్కో మాజీ చైర్మన్ అలీం, మైనార్టీ నాయకులు మజాజ్‌అలీ, నవీద్ ఇక్బాల్, ఖుద్దుస్, అక్బర్‌హుస్సేన్ పాల్గొన్నారు.



దుబ్బ ఎంకే గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మున్నూరు కాపు కులస్తులు

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 5: ఆర్మూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. ఆర్మూర్ పట్టణంలోని లియాఫీ భవన్‌లో ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్మూర్‌ను అన్నిరంగాల్లో ముందు ఉంచానని, మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ గెలిపించాలని కోరారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజనరేందర్, పార్టీ నాయకులు పోల సుధాకర్, ఏజెంట్లు పాల్గొన్నారు.



మంత్రి వేముల బస్సును పరిశీలిస్తున్న పోలీసులు

# మంత్రుల వాహనాల తనిఖీ

రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వాహనాలను ఎన్నికల కమిషన్ అధికారులు ఆదివారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి వేముల వేల్పూర్ నుంచి పచ్చలనడ్కుడ వెళ్తుండగా వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వేముల ప్రయాణించే బస్సును క్షుణ్ణంగా పరిశీలించారు. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ టోల్‌ప్లాజా వద్ద మంత్రి శ్రీనివాస్ గౌడ్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డి వస్తుండగా వాహనాలను నిలిపి పరిశీలించారు.

– వేల్పూర్/భిక్కనూర్, నవంబర్ 5

# గౌడ కులస్తులకు మంచిరోజులు

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- దేశం గర్వించదగ్గ నాయకుడు కేసీఆర్
- సీఎం గెలుపుతో కామారెడ్డిలో మరింత అభివృద్ధి..
- గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వెల్లడి



గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేదికపై విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి,నవంబర్ 5: తెలంగాణ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు మంచిరోజులు వచ్చాయని, సీఎం కేసీఆర్ గౌడలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ కల్యాణ మండపంలో కామారెడ్డి నియోజకవర్గ గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పోటీ చేయడంతో కామారెడ్డి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే గజ్వేల్‌లో ఎంత అభివృద్ధి జరిగిందో.. దానికి మించి కామారెడ్డి అభివృద్ధి చెందుతుందని అన్నారు. హైదరాబాద్‌తో పనిలేకుండా కోరుకున్నవన్నీ వస్తాయని వివరించారు. గౌడ కులస్తుల భవనానికి 5ఎకరాలు కాదు.. 10 ఎకరాలు వస్తాయని అన్నారు. కేసీఆర్ గెలుపుతో కామారెడ్డి మరింత సస్యశ్యామలమవుతుందని తెలిపారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని కేసీఆర్‌ని కొనియాడారు. గత ప్రభుత్వాలు గౌడ కులస్తులను అవమానించాయని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి రోజులు వచ్చాయన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గౌడ కులస్తులపై ఎలాంటి దాడులు జరగలేవని అన్నారు. మామూళ్లు ఇవ్వకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. గౌడ కులస్తులకు 15శాతం రిజర్వేషన్ కల్పించిన మహానేత కేసీఆర్‌ని పేర్కొన్నారు. ప్రతి ఒక్క గౌడ కులస్తుడు మండలాలు, గ్రామాల వారీగా ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని అన్నారు. ఉద్యమంలో అన్ని రకాలుగా ఆదుకున్నది.. గౌడకులస్తులేనని గుర్తుచేశారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం ఆధ్వర్యంలో కులవృత్తులను ప్రోత్సహించినట్లు తెలిపారు.తాను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేశానని, కామారెడ్డి మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ లాంటి నాయకుడు వస్తేనే అభివృద్ధి చెందుతుందని తానే కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే కామారెడ్డి జిల్లా ఏర్పడిందని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచేందుకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపీగౌడ్, చక్రవర్తి గౌడ్, ఎంజీ వేణుగోపాల్ గౌడ్, హరిశంకర్ గౌడ్, మోతె బాల్‌రాజ్ గౌడ్, గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

